# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






## భక్తులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు



తిరుమల, డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి: పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలతోబాటు 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు వచ్చే సామాన్యభక్తులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించాలని ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. వైకుంఠద్వార దర్శన భక్తులకు సదుపాయాలపై శనివారం జెఇఓలు వీరబ్రహ్మం,జెఇఓ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావుతోకలిసి సమీక్షించారు.

# నూతన ఏడాదిలో 'ముందస్తు' ఆశలు!

## రాజకీయనేతల్లో 'ఓటు'గుబులు



ప్రభాతవార్త–తిరుపతి:

2023 నూతన సంవత్సరంలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయా!... ఆ దిశగా రాజకీయ నేతలు తమ సత్తాచాటుకునేందుకు పావులు కదుపుతున్నారా!! అనే ఊహాగానాలు వీడ్కోలు పలికే డిసెంబర్ 31కే మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏ టీ దుకాణం వద్దగానీ, బస్టాండుల్లో ,పదిమంది గుమికూడిన ప్రతి చోటా ఇదే చర్చ జరుగుతోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్దంగాఉండటమేనని రాజకీయ పార్టీల నేతలు అన్ని విధాలా కసరత్తు మొదలుపెట్టారు. గతకొంతకాలంగా ముందస్తు ప్రచారం ,ఊహాగానాలు అటు ప్రజల్లో ఇటు రాజకీయనేతల్లో ఆసక్తికరంగా మారినా నూతన సంవత్సరం 2023లో తప్పదంటే ఏ పార్టీ నాయకుడు భవిష్యత్తు ఏంటనేది ప్రజల్లో చర్చ మొదలైంది. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో 14 నియోజకవర్గాల్లో అటు అధికార వైసిపి, ఇటు ప్రతిపక్ష టిడిపి నేతలు పలు రకాల కార్యక్రమాలతో ప్రజలను కలసి ఓటుబ్యాంకు పదిలం చేసుకునే దిశగా ప్రచారం సాగిస్తున్న విషయం విదితమే. 2023 నూతన సంవత్సరంలో ఏ పార్టీకి ఎలా ఉండబోతుందనేది కూడా ప్రజల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుపతి ,చిత్తూరు జిల్లాల్లో అసెంబ్లీ నియోజకవర్గాలలో అధికార పార్టీకి చెందిన అత్యధికశాతం మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇక ఎంపిలు ఇద్దరూ కూడా వైసిపిలో గెలిచిన వారే. అసెంబ్లీస్థానాలకు సంబంధించి ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధిక స్థానాలు గెలుచుకునే దిశగా కార్యాచరణ సిద్దం చేసుకుంటున్నారు. ప్రజలను కలసి అధికార పార్టీ పనితీరుపై, ప్రజా వ్యతిరేకతపై సమాచారం రాబడుతున్నారు. ప్రజలకు చేరువగా నిలిచి వారి ఆదరాభిమానాలు చూరగొనే దిశగా పనితీరు మార్చుకున్నారు. ఇక అధికార వైసిపిలో చాలావరకు కొంతమంది ఎమ్మెల్యేలు ప్రజలకు దగ్గర కాలేకపోతున్నారని, కనీసం అవసరమైన పనులు ఆ ప్రాంత ప్రజలు చేసుకోలేకపోతున్నామని, సమస్యలు పరిష్కారం కావడంలేదనే వాదన అధికార పార్టీ కార్యకర్తల్లో వినిపిస్తోంది. తిరుపతి ,చిత్తూరుజిల్లాల్లో రెండుమూడు స్థానాల్లో ఎమ్మెల్యేలు పనితీరుపై ప్రజలు సుముఖత చూపుతున్నారని, మిగిలిన చోట్ల అంతంతమాత్రమేననే చర్చ లేకపోలేదు.

ఈ దశలో ముందస్తు ఎన్నికల చర్చ 2023లో ఎంతవరకు సఫలీకృతమవుతుందనేది మాత్రం కాలమే నిర్ణయించనుంది. ఒకవేళ ముందస్తుకు సిద్దమైనా నూతన సంవత్సరం ఏ పార్టీకి అనుకూలంగా మారనుందనేది కూడా ప్రజలే తీర్పునివ్వనున్నారనేది అన్ని పార్టీల నేతల్లో గుబులు.

## కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి

### -మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త : కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలు అభివృద్ధిలో మరింత ముందడుగు వేయాలని రాష్ట్ర భూగర్భ గనులు, విద్యుత్, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంను పురస్కరించుకొని జిల్లా ప్రజానీకంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని, సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

## కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం

### - డిప్యూటీ సిఎం నారాయణస్వామి



జిల్లా ప్రజానీకం కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికి ఈ సంవత్స రంలో అభివృద్ధి వైపు పయనించాలని డిప్యుటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరిం చు కొని డిప్యూటీ సిఎం నారాయణస్వామి శనివారం జిల్లా ప్రజానీకా నికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం లో అందరినికలుపుకొని జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాలని ఆయన ఆకాంక్షించారు.

## నవశకంకు నాంది

### - మంత్రి ఆర్‌కె రోజా



కొత్త సంవత్సరంలో జిల్లా నవశకంకు నాంది పలకాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహా రాల శాఖ మంత్రి ఆర్‌కె రోజా ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంను పురస్కరించుకొని మంత్రి ఆర్‌కె రోజా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలసికట్టుగా జిల్లాను ప్రగతి పథకంలో తీసుకెళ్ళడానికి కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు చేతులు కలపాలని ఆమె పిలుపునిచ్చారు.

## సంబరంగా కొత్త సంవత్సర వేడుకలు

### - జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్



ఆంగ్ల కొత్త సంవత్సర ఉత్సవాలను జిల్లా ప్రజానీకం సంబరాల మధ్య జరుపుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆకాం క్షించారు. ఆంగ్ల సంవత్సర నూతన సంవత్సరం పురస్కరించుకొని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రజలకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజానీకం అభివృద్ధి వైపు పయనించాలని ఆమె కోరారు.

## అభివృద్ధిలో అగ్రగామికి కంకణం

### - జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు



కొత్త సంవత్సరంలో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని ముందడుగు వేయాలని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంను పురస్కరించుకొని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు జిల్లా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను మరింత సద్వినియోగం చేసుకొని ఈ ఏడాది మరింత అభివృద్ధి చెందాలని జడ్పీ ఛైర్మన్ కోరారు.

## అభివృద్ధికి కంకణం

### - కలెక్టర్ హరినారాయణన్



కొత్త సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని ముందడుగు వేయాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కొత్త సంవత్సరంను పురస్కరించుకొని కలెక్టర్ హరినారాయణన్ శనివారం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తోదని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు మరింతగా అభివృద్ధిలో ముందడుగు వేయాలన్నారు.

## ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకొని వేడుకలు

### ఎస్పీ రిశాంత్‌రెడ్డి



ప్రజారోగ్యం, ఆరోగ్యంను దృష్టిలో వుంచుకొని జిల్లా ప్రజానీకం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి నూతన సంవత్సరంను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు శనివారం శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశంలో కోవిడ్ కేసులు వ్యాప్తి పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ఆరోగ్యంను దృష్టిలో వుంచుకొని కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

## 2023లో ప్రజలకు మరిన్ని సేవలు

### -శ్రీవారి భక్తులకు మెరుగైన దర్శనం



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల/తిరుపతి:

2023 నూతన ఆంగ్ల సంవత్సరంలో తిరుపతి జిల్లా ప్రజలకు, శ్రీవారిభక్తులకు అంతా శుభాలు కలగాలని, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా కృషి జరుగుతుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. 2023 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరూ భోగభాగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. తిరుమలలో సామాన్యభక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పన దిశగా పనితీరు సాగిస్తామని టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం తెలిపారు. ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందంతో జీవనం సాగించేలా శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు మెండుగా కలగాలని కోరారు.

# పేదరికమే కొలమానంగా పాలన

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

### నెరవేరిన షికారీల దశాబ్దాల కల -30కుటుంబాలు వైకాపా చేరిక



చౌడేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదరికమే కొలమానంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పల్లెబాట మూడవ రోజున ఆయన మండలంలోని దిగువపల్లి, వెంగళపల్లి, పెద్దకొండామర్రి, కాగతి తదితర పంచాయతీల్లోని 38గ్రామాల్లో ఆయన పర్యటించారు. షికారిపాళెం వాసుల దశాబ్దాల కలను మంత్రి పెద్దిరెడ్డి నెరవేర్చారు. దిగువపల్లి పంచాయతీలోని 160ఎకరాల భూమిని 92మంది షికారీలకు పంపిణీ చేసారు. హార్టికల్చర్ పథకంలో భాగంగా బోర్లు వేయిస్తామనీ, వలసలు వెళ్ళకుండా లాభసాటి వ్యవసాయంతో ఇక్కడే జీవించాలని వారికి సూచించారు. ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాలను అమలు చేస్తోందనీ, అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు తమ మద్దత్తును ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రతి గ్రామానికి రహదారి, మంచినీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మను దర్శించుకొన్నారు. ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్రమౌళిలు మంత్రి పెద్దిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. వేదాశీర్వాదనంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. పలు గ్రామాల్లో ఆర్‌బికే, సచివాలయ, అంగన్‌వాడీ భవనాలను ఆయన జాతికి అంకితం చేసారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జడ్పీ ఛేర్మన్ జి.శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్టీసీ ఉపాధ్యక్షుడు విజయానందరెడ్డి, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, జడ్పీటీసీ ఎన్.దామోధర్‌రాజు, ఎంపిపి జి.రామ్మూర్తి, ఉపాధ్యక్షులు నరసింహులుయాదవ్, సుధాకర్‌రెడ్డి, యువకాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, హెచ్‌డిఎస్ ఛేర్మన్ కళ్యాణ్‌భరత్, సింగిల్‌విండో ఛేర్మన్ రవిచంద్రారెడ్డి, రాష్ట్ర పాల ఏకిరిల కార్పోరేషన్ సభ్యుడు లడ్డు రమణ, రఘు, తొండ శ్రీరాములు, సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గీత కుటుంబానికి

# అండగా ఉంటాం

### డిప్యూటీ సీఎం నారాయణస్వామి



చెక్కు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :

విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన గీత కుటుంబంకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆదుకోవడంలో భాగంగా ఐదు లక్షల రూపాయల చెక్కు అందజేయడం జరుగుతుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండలంలోని మాంబేడు పంచాయితీ పరిధిలోని ధర్మాల్‌చెరువు గ్రామంకు చెందిన గీత ఇటీవల విద్యుత్ తీగలు తగిలి ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో మృతి చెందిన గీత కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబంకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇటీవల మండలంలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుందని గుర్తుచేశారు. నగదును పిల్లలకు ఉపయోగపడేలా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గీత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సుకుమార్, సర్పంచ్ కవిత, నాయకులు బట్టే సుబ్రమణ్యం, రామయ్య, వెంకటాచలపతి, పొన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెన్షన్ల పండుగ

**- ఈ నెల నుండి పెన్షన్ లబ్ధిదారులకు రూ.2,750 అందజేత**

**- 2.67 లక్షల లబ్ధిదారులకు రూ.73.04 కోట్లు లబ్ధి**

*చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

*జిల్లాలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద జనవరి నుండి లబ్దిదారులకు 2,750 రూపాయలు అందించడం జరుగుతుందని ఇన్‌ఛార్జీ కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు సామాజిక పెన్షన్ల కింద లబ్దిదారులకు ప్రతి నెల 2,500 రూపాయలు చెల్లించేదని అయితే జనవరి నుండి ప్రతి పెన్షన్ దారుడికి 2,750 రూపాయలు అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను జిల్లా స్థాయిలో చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దిళిప్యుటీ సిఎం నారాయణస్వామి, జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజాలు, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డప్పలు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారన్నారు.*

### ఉష్ణోగ్రతలు

31/12/2022



- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 26 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 32 డిగ్రీలు
- వెంకటగిరి 33 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

### బంగారం ధరలు

31/12/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5, 130

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,596

### కోడిగ్రుడ్ల ధరలు

31/12/2022



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## వైకుంఠ ఏకాదశికి అమ్మవారి ఆలయంలో ఏర్పాట్లు



తిరుచానూరు,డిసెంబర్ 31 ప్రభాతవార్త:

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో 2వ తేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా ఉదయం 8-30 నుండి 10 గంటల వరకు శ్రీకృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు.అనంతరం 11 నుండి మద్యాహ్నం 12 గంటల వరకు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అమ్మవారు కటాక్షించనున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో కళ్యాణోత్సవం,బ్రేక్ దర్శనం,అష్టదళ పాదపద్మారాధన సేవలను టిటిడి రద్దు చేసింది.జనవరి 3వ తేదీ ద్వాదశి రోజున ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు తిరుమంజనం,చక్రస్నానం నిర్వహిస్తారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో రద్దీ



## శనీశ్వరుని పూజలకు క్యూకట్టిన భక్తులు



శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం శనివారం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. 2022 చివరి రోజు ఉదయం అయితే కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది కాబట్టి శనివారం సాయంత్రం మార్కెట్లో రద్దీ చోటు చేసుకుంది. ఓ వైపు ఆలయానికి భక్తులు మరో వైపు చుట్టుపక్కల పల్లెల నుంచి కొనుగోళ్ళకు వచ్చిన భక్తులతో రద్దీ చోటు చేసుకుంది. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. కాగా జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హ శనీశ్వరుని అభిషేక సేవలో పాల్గొన్నారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు.ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.

# నూతన సంవత్సరంలో మరింత పక్కాగా అభివృద్ధి

## - మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ



చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త: కొత్త సంవత్సరంలో చిత్తూరు నగర పాలక సంస్థను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడా నికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కమీషనర్ కొత్త సంవత్సరంలో చిత్తూరు నగర పాలక సంస్థను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకొంటామన్నారు. నగరంలో కూడళ్ళ సుందరీకరణ, స్మార్ట్ రోడ్ల అభివృద్ధి, చెత్తరహిత నగరంగా చిత్తూరు, స్వచ్ఛ చిత్తూరు, మొక్కల పెంపకం, పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలతో పాటు మౌళిక వసతుల కల్పనకు నగర పాలక సంస్థ కృషి చేస్తున్నామని కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు.

## లిటిల్ రోస్‌లో నూతన సంవత్సర సంబరాలు

చిత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త: గాంధీరోడ్డులోని లిటిల్‌రోస్ ఉన్నత పాఠశాలలో నూతనసంవత్సరసంబరాలనువేడుకగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంటట్ డా. బి. గోపాల క్రిష్ణమూర్తి తెలిపారు. పాఠశాల ప్రాంగణంను బెలూన్లు, పుష్పాలతో సుందరంగా అలంకరించి నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు పంచుకొన్నారు.పాఠశాల డైరెక్టర్లు డా.లోహిత్‌కుమార్, పవిత్ర, అకడమిక్ ఇన్‌ఛార్జీ దుర్గా, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు నీటిశుద్ధి యంత్రం వితరణ

శాంతిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు అనుకోని అతిథులం మేము బృందం నీటి శుద్ధి యంత్రాన్ని వితరణగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నగేష్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు జోగేందర్, లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిపురంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం



శాంతిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక శివాలయం వీధిలో డ్రైనేజీ సమస్య పరిష్కారంకు సర్పంచ్ ఎవిజయరాంచర్యలుచేపట్టారు.పాతికేళ్లగాడ్రైనేజీలేకప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈనేపథ్యంలో ఏడు లక్షల నిధులతో కొత్తగా భూగర్భ డ్రైనేజీనిర్మాణంకుపనులనుశనివారంప్రారంభించారు.ఎఇ విజయ్‌భాస్కర్ పనులు పరిశీలించారు. కాలువ సమస్య పరిష్కారం కానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



రామకుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల ఆస్పత్రి అధ్వర్యంలో శనివారం రామకుప్పంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 160మంది హాజరు కాగా వీరిలో కంటి ఆపరేషన్లకు60మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైద్యులు మహబూబ్,సుభాన్, పవన్‌కుమార్, మానస్, నీరజ, వెన్నెల, పిఆర్ఎ వెంకటేష్ పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక



రామకుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

స్థానిక డా॥ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో జిల్లా అండర్ –19 బాల,బాలికల షూటింగ్ బాల్ జట్ల ఎంపికను శనివారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు వంద మంది హాజరు కాగా జట్లను ఎంపిక చేసినట్లు గేమ్స్ కార్యదర్శిజయరామయ్య తెలిపారు. ఈజట్లు జనవరిలో కర్నూలు లోజరిగేరాష్ట్ర స్థాయిపోటీల్లోపాల్గొంటారన్నారు.కార్యక్రమంలోప్రిన్సిపాల్‌మన్సూర్ అలీ, వెంకటరమణారెడ్డి, కుప్పం ప్రిన్సిపాల్ తులసీరామ్, జిల్లా కార్యదర్శి నరేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భరత్‌చే ఎస్టీయు కేలండర్ల ఆవిష్కరణ



కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) నూతన ఏడాది కేలండర్లను చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, సంఘనేతలు సుబ్బరాం, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోను రాణించాలి - జడ్పీచైర్మన్ శ్రీనివాసులు



పెద్దపంజాణి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలని జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు సూచించారు. శనివారం నిడిగుంట హైస్కూల్‌లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ –17 వాలీబాల్ జట్ల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జాతీయ జెండాకు వందనం చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా పోటీల నిర్వహణకు సహకారం అందించిన అంజప్పను సత్కరించారు. కార్యక్రమంలో పలమనేరు ఎఎంసి ఛైర్మన్ హేమంత్‌రెడ్డి, ఎంపిపి రెడ్డెప్ప, జడ్పీటిసి సుష్మాకీర్తి, మండల కన్వీనర్ బాగారెడ్డి, సర్పంచులు సుబ్రమణ్యంరెడ్డి, నగేష్, రాజారెడ్డి, ఎంఇఒ హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతు

– రాష్ట్ర తెదేపా దాసరిసాధికార సమితి కన్వీనర్ అప్పారావు



కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలోని దాసరి కులస్తులు ఐక్యతతో త్వరలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ప్రారంభించే యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర తెదేపా దాసరిసాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పరిధి అనిమిగానిపల్లిలో జరిగిన దాసరి కులస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో ఉన్న దాసరి కుటుంబాలు పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించాలని సంఘ నేతలకు సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా, రాష్ట్ర నేతలు కోలా జయచంద్ర, గోవిందు సుబ్బయ్య, ఇమ్మడిచెట్టి వెంకటేశ్వర్లు, గోవిందు, చంద్రశేఖర్, కుప్పం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, హరికృష్ణ, దాసరి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తనయుడు రవీంద్రబాబు మృతి



పెద్దపంజాణి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

పలమనేరు మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు కుమారుడు, మాజీ జడ్పీటిసి రవీంద్రబాబు మృతి చెందారు. మాజీ ఎంపిపి విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపిపి రెడ్డెప్పలు రవీంద్రబాబు మృతదేహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నిడిగుంట

## క్షేత్ర స్థాయికి పక్కాగా ప్రభుత్వ పథకాలు

– సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



యాదమరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అర్హులైన వారికి తీసుకెళ్ళడానికి సచివాలయ కన్వీనర్లు పక్కాగా కృషి చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. యాదమరిలోని ఓ కళ్యాణ మండపంలో శనివారం సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయంరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను గ్రామ వాలంటీర్ల సహాయంతో అందిస్తుందన్నారు. జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో వుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు, మదనపల్లిమాజీఎమ్మెల్యేదేశాయ్‌తిప్పారెడ్డి,ఎంపిపిసురేష్‌బాబు, మండల వైకాపా నాయకులు మాదిరెడ్డిపల్లి మనోహర్‌రెడ్డి,మాజీ జడ్పీటిసీమనోహరన్,పెద్దసంఖ్యలోఎంపిటిసీలు,సర్పంచ్‌లు,నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయం సిబిఎస్‌ఈ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



చిత్తూరురూరల్, డిసెంబరు 31 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణం సుందరరాజపురంలోని విజయం సిబిఎస్‌ఈ స్కూల్ తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కింగ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత ఎస్ ఎస్‌కేరాజ, గేట్, గీతం విద్యాసంస్థల అధినేత టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఒత్తిడిలేనివాతావరణాన్నికల్పిస్తూ,క్రీడలు,సాంస్కృతిక కార్యకలాపాలకు అలవాటు చేయాలని పేర్కొన్నారు. అలాగే విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావితరాలకు మార్గదర్శకంగా ఎదగాలనీ అందుకు అవసరమైన నైపుణ్యాలను సాంకేతికను విద్యార్థి దశ నుండే నేర్చుకోవడానికి అవసరమైన అన్ని రకాల నైపుణ్యాలను సాంకేతికను విజయం సిబిఎస్‌ఈ స్కూల్‌లో ఏర్పాటు చేసామని తెలిపారు. అనంతరం వివిధ రకాల క్రీడా పోటీలు, అకడమిక్స్‌లో ప్రథమ స్థానంసాధించినవిద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో విజయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌డా.ఎం.శైలజామూర్తి,సిబిఎస్‌ఈ ప్రధానోపాధ్యాయురాలు కౌశల్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మత్తుకు బానిసలుగా చేస్తున్న ప్రభుత్వం



పాలసముద్రం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారిని మత్తు పదర్థాలకు బానిస చేస్తోందని జిడినెల్లూరు నియోజకవర్గ దేశం ఇన్‌ఛార్జీ భీమినేని చిట్టిబాబు ధ్వజమెత్తారు. మండలంలోని కావేరిరాజపురంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రాష్ట్రం గంజాయి ఎగుమతుల్లో అగ్రస్థానం దక్కించుకొందని ఆరోపించారు. రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరాలుగా రోడ్ల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రతి రహదారిపై రెండు అడుగులు నడవాలంటే ప్రజలు భయపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు విడుదల చేసినా పంచాయతీలకు ఈ నిధులు ఇవ్వకుండా గ్రామాలను ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు శేఖర్‌రాజు, సాంబశివం, విజయకుమార్, అరుళ్‌నాథన్, బాస్కర్‌నాయుడు, కంఠప్రతాప్, ఆంజనేయులు, త్యాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ ట్రస్ట్‌కు 50 వేలు విరాళం



కాణిపాకం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తురాలు శనివారం 50 వేల రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు చిత్తూరుకు చెందిన రాజమ్మ అనే భక్తురాలు 50,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొత్తాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెంటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన స్పెక్టర్ రమేష్‌లకు అందజేశారు.

## లయన్స్‌క్లబ్‌చే విద్యార్థులకు కిట్లు పంపిణీ



సదుం, డిసెంబరు 30 ప్రభాతవార్త

మండలంలోని బీసీ బాలికల వసతి గృహంలోని విద్యార్థి నులకు సదుం లయన్స్‌క్లబ్ ఆఫ్ మణికం ఠ ఆధ్వర్యంలో శనివారం కిట్లు పంపిణీచేశారు. లయన్స్‌క్లబ్ గవర్నర్ మీనాక్షి గోపాలకృష్ణారావు తన కుమార్తె వివాహదినోత్సవం సందర్భం గా అందజేశారు. ఈ కిట్లలో టవల్, దువ్వెన, అద్దం, పేస్టు, సాంపు,సోపులు ఉన్నాయి. కార్యక్రమంలో హాస్టలువార్డన్ లయన ఉమామహేశ్వరి, లయన్స్‌క్లబ్ రీజియన్ చేర్‌పర్సన్ రాజారెడ్డి, లయన్స్‌క్లబ్ సదుం మండల అధ్యక్షుడు మనోజ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రమాదానికి .... హత్యకు వైసీపీ నాయకులకు తేడా తెలియదా !

– చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చినబాబు



వెదురుకుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : కందుకూరులో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రంకు బహిరంగ సభలో అనుకోకుండా ప్రమాదవశాత్తు ఎనిమిమంది మృతి చెందిన సంఘటన పై వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం అని చిత్తూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెదురుకుప్పం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి.. హత్యకు తేడా తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. మురుగు కాలువ ఓపెన్‌గా ఉంచడం ఎవరి తప్పో ముందు తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి, నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు రవి, వరప్రసాద్, మనోహర్ నాయుడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడాదికి లక్ష్మీపురం ఆలయం ముస్తాబు



కుప్పంరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఆంగ్ల నూతన ఏడాదికి మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయం ముస్తాబైంది. ఏటా ఈ ఆలయంలో నూతన ఏడాది నాడు శ్రీవారు విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. కుప్పం పరిసర ప్రాంతాలనుంచే కాక కర్ణాటక,తమిళనాడు సైతం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈనేపథ్యంలో ఆలయం ఎదుట క్యూలైన్లు, విద్యుద్దీపాలంకరణ చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కౌన్సిలర్ మణి తగు చర్యలు చేపట్టారు.

## పాలమంగళంలో టిడిపి ఇదేమి కర్మ కార్యక్రమానికి స్పందన



నారాయణవనం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని పాలమంగళంలో నిర్వహించిన ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హెచ్ హేమలత, ఆమె కుమార్తె హేలన్ మేమలతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడిందన్నారు. అంతకుముందు నెల్లూరు జిల్లా కందుకూరు ఘనటలో మృతి చెందిన టిడిపి కార్యకర్తల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాలమంగళం దళితవాడకు చెందిన యువకులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఎన్ భాస్కరన్, మాజీ వైస్‌ఎంపిపి సుబ్రమణ్యం, నాయకులు బిట్ర బాలసుబ్రమణ్యం, తిరుమల, మురుగేశరెడ్డి, కూల్ డ్రింక్స్ రమేష్, వేలురెడ్డి,, మాణిక్యంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యం - ఎమ్మెల్సీ భరత్



శాంతిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

సిఎం జగనన్నతోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమని చిత్తూరు ఎమెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. శనివారం గడపగడపకు కార్యక్రమం వంద రోజులు కార్యక్రమను మండలంలోని బండపల్లి పంచాయతీలో ఆయన చేపట్టారు. ఈసందర్భంగా ఏఏ ఇంటికి ప్రభుత్వ పథకాలతో ఎంత లబ్ది కలిగిందో వివరించారు. ఈసందర్భంగా పలువురు తెదేపా కార్యకర్తలు వైకాపాలో చేరారు. ఎమ్మెల్సీ భరత్ పాదయాత్ర వందరోజులకు చేరడంతో వైకాపా నేతలు కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, ఎవి జయరాం, దండపాణి, మునిరత్నం గౌడు, వెంకటేష్, కుమార్, చంద్ర, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## నూతన వేడుకలకు సిద్ధమైన ఆలయాలు

తడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

2023 నూతన సంవత్సరానికి తడ మండలంలోని పలు ఆలయా లు సిద్ధమయ్యాయి. స్థానిక బోడిలింగాలపాడులో ఉన్న పలు దేవా లయాలు సమూహాలను నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం చేశారు.చల్లాతమ్మఆలయాన్ని సుందరంగా అలంకరించారు. మండల పరిధిలోని పలు వైష్ణవ, శివాలయాల్లోనూ కొత్త సంవత్సరం తొలిరోజును దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తారని ఆయా ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## నూతన సంవత్సరానికి ఘనంగా ఏర్పాట్లు

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నాయుడుపేట ప్రాంతంలో 2023 నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. పట్టణంతో పాటు మండలంలోని పలు ఆలయాలు ముస్తాబు చేశారు. పట్టణంలోని పలు దుకాణాల ఎదుట ప్రత్యేకంగా అలంకరించి విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి ఆకర్షిస్తున్నాయి. స్వీట్ల దుకాణాలు, రెడీమేడ్ షాపుల దుకాణాల వద్ద సందడి నెలకొంది. మండలంలోని ప్రజలు నాయుడుపేటకు చేరుకోవడంతో సాయంత్రం పండుగ వాతావరణం నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇదిలావుంటే నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నాయుడుపేట సీఐ సోమయ్య ఇప్పటికే ప్రత్యేకంగా సూచించారు.

## రైతులు పంటనమోదు చేసుకోవాలి ...ప్రసాద్‌రావు

నాయుడుపేట రూరల్ డిసెంబరు 31 ప్రభాతవార్త :

వ్యవసాయంను సాగుచేపట్టే ప్రతి ఒక్కరైతు తప్పనిసరిగా పంటనమోదు చేయించుకోవాలని జిల్లావ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు తెలియజేశారు. ఆయన శనివారం నాయుడుపేట మండలం జువ్వలపాళెం గ్రామంలో పంట, ఈకేవైసి నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ సాగును చేపట్టే ప్రతిఒక్కరైతు తప్పనిసరిగా పంట నమోదు,ఈకేవైసిలను విధిగా చేయించుకోవాలని సూచించారు. దీనిద్వారా రైతులకు రైతుభరోసా, క్రాప్‌ఇన్స్‌రెన్స్, సున్నావడ్డీ, ధాన్యంకొనుగోలు, ప్రభుత్వ పథకాలు రైతులకు వర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బందికి పంటనమోదు, ఈకేవైసి నమోదులపై పలుసూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎడిఎ ధనుంజయరెడ్డి, నాయుడుపేట ఎవొ గణేష్, పుట్టయ్య, భవాని, చెంగయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

## పోలేరమ్మ ఆలయం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనం



వెంకటగిరి, డిసెంబరు 31, ప్రభాతవార్త: వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ ఆలయం 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆవిష్కరించారు. పోలేరమ్మ ఆలయానికి సంబంధించి జాతర పూజలతో కూడిన పూర్తి వివరాలతో ముద్రించిన క్యాలెండర్‌ను ఆలయం అధికారులు ముద్రించారు. ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. అమ్మవారికి బంగారు కిరీటాన్ని దాతల సహకారంతో తయారు చేయించామని తెలిపారు. పులితోటలోని చెంచమ్మ ఆలయం క్యాలెండర్‌ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో శ్రీనివవాసులురెడ్డి, పాలకవర్గం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయండి

## - సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



తడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గ్రామాల్లో పనిచేసే వాలంటీర్లు, సచివాలయాల కన్వీనర్లు ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన తడలో జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలనుగ్రామాల్లో,వార్డుల్లో తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాలను రూపకల్పన చేసి పేద బడుగువర్గాల సంక్షేమానికి వినియోగిస్తున్నారని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. కొత్తగా నియమితులు కానున్న కన్వీనర్లు సైతం ప్రభుత్వ పథకాల ప్రచారంలో నిర్లక్ష్యం లేకుండా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జనవరి నుంచి పెంచుతున్న పింఛన్ల నగదు వివరాలను కూడా ఇప్పటి నుంచే జనాలకు తెలియజేయాలని ఆయన సూచించారు.సూళ్లూరుపేటనియోజకవర్గంవైసీపీపరిశీలకుడు సుధీ ర్‌రెడ్డి,మండలఅధ్యక్షుడుకొళవిరఘురెడ్డి,జడ్పిటిసి ఇందుమతి, డిసిఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కుప్పంపాటి వెంకటేష్, సిహెచ్ రమేష్, పలువురు పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల తనిఖీలు

– యువతకు పలు సూచనలిచ్చిన ఎస్ఐ

దొరవారిసత్రం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాల్లో ఎస్ఐ జె.తిరుమలరావు, సిబ్బంది పరిశీలించారు. శనివారం గ్రామాల్లోని యువతకు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచనలు, సలహాలిచ్చారు. మద్యం సేవించి అర్థరాత్రి సమయాల్లో వీధుల్లో, రోడ్లపై సంచరించకూడదన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో డిజె సెట్లు లేకుండా చూసుకోవాలని, అలా ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని, 9440796359 నంబర్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## జువ్వలపాలెంలో పర్యటించిన జిల్లా వ్యవసాయాధికారి

నాయుడుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నాయుడుపేట మండల పరిధిలోని జువ్వలపాలెం గ్రామంలో వరి పంటను తిరుపతి జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో భాగంగా తిరుపతి జిల్లాలో 2.5 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంటల సాగులో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఆయన వెంట ఏడీఏ ధనుంజయరెడ్డి, ఏవో గణేష్, ఏఈవో పుట్టయ్య, వీఏఏలు భవాని, చెంగల్‌రాయులు, రైతులు ఉన్నారు.

## విలీనంతో ఉద్యోగ భద్రత

– ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడంతోనే ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం ఆయన సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో తిరుపతికి 9 అద్దె బస్సులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా కేంద్రంగా అయిన తర్వాత సూళ్లూరుపేట ప్రాంతం నుంచి ప్రజలకు రవానా వ్యవస్థను మెరుగుపరిచేందుకుఈబస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ప్రజలుఈఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలనిఆయనకోరారు.ఆర్టీసీ సేవలు వినియోగించుకుంటే రాష్ట్రప్రగతికి బాటలు వేసిన వారవుతారని ఆయన చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృ ద్ధి కార్యక్రమాలను ప్రజలు స్వాగతించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షులు కళత్తూరు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తడ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

తడ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యానికి గురైన తడ పంచాయతీ సర్పంచ్, పులికాట్ జాలర్ల నాయకుడు కె.ఆర్ముగంను శనివారంసాయంత్రంసూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. తడ కొత్తకుప్పంలోని ఆర్ముగంఇంటికి వెళ్లి ఎమ్మెల్యే ఆయన యోగక్షేమాలను విచారించారు. తిరుపతి ఆసుపత్రిలో ఉండి ఇంటికి చేరినఆర్ముగంను ఎమ్మెల్యేతో పాటు మండలంలోని పలువురు వైసీపీ నాయకులు కూడా పరామర్శించార

## ద్రవిడ వర్సిటీలో పి.జి.కోర్సుల ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

కుప్పం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ద్రవిడ వర్సిటీలో 2022–23విద్యాసంవత్సరానికి గాను వివిధ రెగ్యులర్ పిజి కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఎపిపిజిసెట్ –2022లో అర్హత సాధించిన అభ్యర్థులు జనవరి 3వతేది వర్సిటీ ప్రాంగణంలో చేపట్టే స్పాట్ అడ్మిషన్లద్వారా ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఎంఎ (ఆంగ్లం, తెలుగు, లింగ్విస్టిక్, సిడిఎల్, ఫోక్‌లోర్, హిస్టరీ, ఫిలాసఫీ), ఎంఎస్‌సి (కంప్యూటర్ సైన్స్, బయో టెక్నాలజీ, మైక్రో బయాలజీ, జువాలజీ,కెమిస్ట్రీ), మాస్టర్ ఆఫ్ లై బ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ః కోర్సుల్లో ప్రవేశాలకు మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు జరుపుతామన్నారు. వివరాలకు 8331039620లేదా వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి – ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



బంగారుపాళ్యం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కోరారు. శనివారం స్థానిక కళ్యాణ మండపంలో గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాలను ప్రజల వద్దకు చేరేలా వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి వైకాపా ప్రభుత్వం ఏర్పాటు అయ్యేవిధంగా సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్, వైస్‌ఎంపిపిలు శిరీష్‌రెడ్డి, జయకుమార్‌లు, ఎఎంసి ఛైర్మన్ నారే సోమశేఖర్, వైస్‌ఛైర్మన్ సర్ధార్, పలువురు పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎంఇజిపి యువతకు వరం : డిఆర్‌డిఎ పిడి


పిఎంఇజిపి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి

చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త: ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం యువతకు వరం లాంటిదని ఈ పథకంను సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు నడుం బిగించాలని డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ అన్నారు. డిఆర్‌డిఎ సమావేశభవనంలో శనివారం పిఎంఇజిపి పథకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు యువతకు ఈ పథకం వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ పథకం కింద పరిశ్రమలు ఏర్పాటు చేసే యువతకు ప్రభుత్వం ఆర్థిక మద్దతు కల్పించడంతో పాటు సబ్సిడీ సైతం మంజూరు చేస్తోందన్నారు. అయితే లబ్ధిదారులు ఎంచుకొనే పరిశ్రమలపై పూర్తి అవగాహనతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు సైతం గుర్తించాల్సిన అవసరం వుంటుందన్నారు. అప్పుడు ఎంచుకొన్న ప్రాజెక్టుతో మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. కెవిఐసి నోడల్ ఆఫీసర్ కోటిరెడ్డి మాట్లాడుతూ పిఎంఇజిపి పథకంలో సులభతరంగా సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనే అవకాశం వుంటుంద న్నారు. ఈ పథకం ద్వారా తయారీ రంగ కార్యక్రమాలకు 50 లక్షల రూపాయలు, సేవా రంగ కార్యకలాపాలకు బ్యాంకుల నుండి 20 లక్షల రూపాయల వరకు రుణం పొందవచ్చునన్నారు. అలాగే ప్రాజెక్టు వ్యయంలో ప్రభుత్వం 35 శాతం సబ్సిడీ మంజూరు చేస్తోందన్నారు. ఎల్‌డిఎం శేషగిరిరావు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఎఓ బాబురెడ్డి, ఎస్‌బిహెచ్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్‌జిబిహెచ్ఓ వెంకటరత్నం, ఐపిఓ సంజీవ, మైనార్టీ కార్పొరేషన్ ఇడి వెంకటేష్, డిఆర్‌డిఎ డిపిఎం రవి, ఇతర అధికారులు, డిఆర్‌డిఎ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి పటిష్ట భద్రత, బందోబస్తు చర్యలు:జిల్లా ఎస్పీ



తిరుపతి క్రైం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని శని వారం ఎస్పి కార్యాలయం నందు టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ నరసింహకిషోర్, జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ఏకాదశి ద్వాదశి పర్వదినాలో వైకుంఠ దర్శనార్థం స్థానిక ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అశేష భక్త జనం వస్తున్నందున వారికి భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఉన్నామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు వైకుంఠ ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏకాదశి, ద్వాదశి రోజుతో పాటు మొత్తం పది రోజులు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం వుంటుంది. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని టోకన్ల జారీ కేంద్రాలలోని క్యూలైన్లలో తోపులాటలు జరగకుండా అలాగే రద్దీని నియంత్రించడానికి తగినంత పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా భక్తులు తమ విలువైన ఆభరణాలను భద్రంగా చూసుకోవాలని అలాగే తమతో పాటు వచ్చిన పిల్లలను జాగ్రత్తగా ఉంచుకోవాలని అన్నారు.

## సంవత్సరాది ఏర్పాట్లును పరిశీలించిన ఛైర్మన్, ఈఓలు

కాణిపాకం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా సత్య ప్రమాణాలకు పెలవైన కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు శనివారం పరిశీలించారు. నూతన సంవత్సరాది సందర్భంగా విఘ్ననాధుడైన గణనాధుని దర్శించుకుంటే అంతా శుభాలే కలుగుతాయని భక్తుల విశ్వాసం.దీనితో జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుండి కూడా స్వామి దర్శనార్థం సుమారు లక్ష మందికి పైగా భక్తులు వస్తారని ఆలయ అధికారుల అంచనా.ఈమేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆదివారం వేకువజామున 4 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమగునట్లు తెలిపారు. క్యూలైన్లును ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అంతకు ముందు భక్తుల భద్రత దృష్ట్యా చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డితో కలసి ఈఓ కూలైన్లును పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ 200 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురు డీఎస్పీలు, ఆరు మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 170 మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, మహిళా కానిస్టేబుళ్ళు, స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఏడాది దర్శనానికి ఏర్పాట్లు పూర్తి



చంద్రగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త: నూతన ఏడాది జనవరి ఫస్ట్ రోజున భక్తుల రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు చేసినట్లు శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ స్పెషల్ గ్రేట్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి తెలిపారు. శనివారం ఈ మేరకు అధికారులతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనవరి 2న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని 12.05 గంటల నుండి 2 గంటల (రాత్రి) వరకు ధనుర్మాస కైంకర్యాలు నిర్వహించనున్నట్ల తెలిపారు. తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేకువజామున 2 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతంచనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జనవరి 2న ఆర్జిత కల్యాణోత్సవం రద్దు చేసినట్లు వెళ్లడించారు. జనవరి 3న వైకుంఠ ద్వాదశిని పురస్కరించుకుని వేకువజామున 4 గంటల నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారన్నారు. ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు చక్రస్నానం నిర వ్హహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ గురుమూర్తి, అసిస్టెంట్ లా ఆఫీసర్ యుగంధర్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటస్వామి, విఐ సురేష్ రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు కె.ఎస్.రాజు స్వామి, పరిచారకులు ఉదయ్‌తేజ, జమేదార్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శ్రీలంక మంత్రి పూజలు



శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త : పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపథ్యంలో శనివారం శ్రీలంక అర్బన్‌డెవలప్ మెంట్, గృహనిర్మాణ సంస్థ మంత్రిప్రసన్న రణ తుంగ కుటుంబసభ్యులతో శివయ్య సేవలో పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యుడు మల్లికార్జున్‌రెడ్డిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల గర్భాలయ దర్శనం చేసుకున్న వారికి ఆలయ ప్రాశస్త్యం గురించి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఆలయంలోని శిల్ప కళను చూసిన శ్రీలంక మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆలయ నిర్మాణం ఎప్పటిదని ప్రశ్నించారు.వారికి ఛైర్మెన్ చోళ,పల్లవ రాజుల కాలం నాటిదని వివరించారు. దర్శనం తరువాత వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వాగతం, ఏర్పాట్లను ఎఇఓ ప్రసాద్, పిఆర్ఓ శ్రీనాథ్, ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఆలయ అభిషేక ప్రధాన గురుకుల్ రాజజేష్ పర్యవేక్షిం చారు. బందోబస్తును ఎస్ఐలు తిమ్మయ్య పర్యవేక్షించారు.

## చిత్తూరులో ఆంక్షలపై పోలీసుల బైక్ ర్యాలీ



చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరిధిలో కొత్త సంవత్సరం పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు శని, ఆదివారాల్లో విధించిన ఆంక్షలపై నగరంలో పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ కొత్త సంవత్సరం పురస్కరించుకొని చిత్తూరు నగర పరిధిలో శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున వేడుకలు జరుగుతాయని, కుటుంబ సభ్యులతో కలసి ప్రతి ఒక్కరు కొత్త సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలకాలని ఆయన కోరారు. ప్రజలు సంతోష వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ నరసింహరాజు, టుటౌన్ సిఐ భాస్కర్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## జీ పాళెం జగనన్న నిర్మాణాలను పరిశీలించిన కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త : జగనన్న ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ జీ పాళెం జగనన్న లే అవుట్‌ను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అనుపమ అంజలి శనివారం పరిశీలించారు. అనుకున్న మేరకు పనులను చేపట్టి సకాలంలో నిర్మాణాలను పూర్తి చేయాలని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరగబోవు గృహ ప్రవేశాలకు ఇళ్ళను సిద్ధం చేయాలని కమిషనర్ అనుపమ అన్నారు. తిరుపతి అర్బన్ నివాసితులకు కేటాయించిన ఇంటి స్థలాల్లో నిర్మాణాలు వివిధ దశల్లో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, జీ పాళెంలో ఇళ్ళ నిర్మాణాలకు ముందుకొచ్చిన లబ్ధిదారుల సహకారంతో ఇరవై ఇళ్ళను గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తున్నట్లు డిఈ మహేష్ కమిషనర్‌కి వివరించారు. అదే విధంగా సుమారు వంద ఇళ్ళ స్థలాలు కేటాయించినా కూడా ఆ స్థలాల్లో లీగల్‌గా ఇబ్బందులు రావడంతో వారికి ఆ లే అవుట్లలోనే సర్వేలు నిర్వహించి కొత్తగా ప్లాట్లు కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. కొన్ని నిర్మాణాలు గోడలు పూర్తి చేసుకోవడం, మిగిలినవి స్లాబ్ లెవల్లో పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఐరన్ కొంత లేకుండా హౌసింగ్ అధికారులతో కలిసి పని చేయాలని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. లే అవుట్ పరిశీలనలో కమిషనర్ వెంట డిఈ మహేష్, హౌసింగ్ సిబ్బంది, అమ్నెటి సెక్రట్రీలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని వైభవం అందించింది రోమశ మహర్షియే!



శ్రీకాళహస్తి డిసెంబర్ 31 ప్రభాతవార్త : పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం వైభవం, ప్రాశస్త్యంను భావితరాలకు అందించింది రోమశ మహర్షి విగ్రహం నేటికి శ్రీకాళహస్తీశ్వ రాయంలో వెలసి ఉంది.ఈ దివ్యక్షేత్రానికి సంబంధించిన సమాచారం అందించిన మహర్షిదే అనే అభిప్రాయం ఉంది. నేడు మనం చదువుతున్న తెలుసుకుంటున్న శ్రీకాళహస్తీశ్వరుని వైభవం, పుణ్యక్షేత్ర మహిమ అంతా వారు అందించినదే అని కురువృద్ధులు చెబుతున్నారు. రోమశ మహర్షి భరద్వాజ మహర్షికి విపులంగా ఈ పుణ్యక్షేత్ర వైభవం గురించి వివరించినట్లు స్థల పురాణంలో కూడా పేర్కొనబడింది. ఆ సమాచారాన్నే భరద్వాజ మహర్షి సౌనకాది మునులకు,వారి ద్వారా లోకాలకు చేర్చబడింది. రోమములతో కూడిన శరీరం కల్గిన మహర్షి బ్రహ్మదేవుని కన్నా ఎక్కువ ఆయుషు కలిగిన అపర శివభక్తుడు రోమశ మహర్షి అని చెబుతారు. శ్రీకాళహస్తీశ్వరుని నిత్యదర్శనాపేక్షి అయి ప్రధాన ద్వారంలోని రెండు గడపల మధ్య ఇప్పటికి నిర్వికల్ప సమాధిలో శివోహం భావనలో ఉంటారని పరిశీలకులు చెబుతున్నారు.ప్రక్కనే గల చిన్న గుడి లో దివ్య దర్శనం ఇస్తున్నారు.వీరిని దర్శించుకునే వారికి సత్‌ఫలితాలు లభిస్తాయని అంటేకాక అపమృత్యు దోష ఉన్న వారికి దోష నివారణ పరిహారం అవుతుందని భక్తుల విశ్వాసం అని ప్రముఖులు చెబుతున్నారు.

## కన్నుల పండువగా గౌరమ్మ గ్రామోత్సవం



శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజల్లో భాగంగా శనివారం గౌరమ్మ గ్రామోత్సవంను కన్నుల పండువగానిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకారమండపంలో ముస్తాబు చేసారు.బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం నుంచి రాజగోపురం నుంచి వాహనాల మండపంలో వాహనంపై అధిరోహింపజేసి గ్రామోత్సవం నిర్వహిం చారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, దఫేదార్ రాజాలు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.ట్రాఫిక్‌ను ఎఎస్ఐ జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు. ఊరేగింపు నాలుగుమాడావీధుల్లో సాగింది.

## శ్రీహరికోటలో భవనంపై నుంచి జారిపడి ఒకరు మృతి



తడ (శ్రీహరికోట), డిసెంబర్ 31 ప్రభాతవార్త : శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్)లో శనివారం ఒక భవనం నుంచి జారిపడి కార్మికుడు మృతిచెందాడు. మరొకరు తీవ్రగాయాలకు గురయ్యారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన కూలీల బృందం శ్రీహరికోటలో పనిచేసే ఎన్‌సిసి కంపెనీలో కార్మికులుగా ఉన్నారు. 30 మందికి పైగా ఉన్న ఈ బృందంలో ఇద్దరు హెచ్‌ఐఎల్ బిల్డింగ్‌లో 5వ అంతస్తులో ప్యాచింగ్ వర్క్ చేస్తున్నారు. ఈ సిమెంటు పని చేస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు జారిపడిపోయారు. వీరిలో ఎస్.కె. హసిబుల్ (37) అక్కడికక్కడే మృతిచెందగా, నామ్‌రుల్ షేక్ (40) తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ఇతన్ని స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. శ్రీహరికోట ఎస్ఐ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. కార్మికుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అగ్రి మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి, కర్నూలు జిల్లా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, తెలంగాణా అడిషనల్ డీజీ మధుసూదన్‌రెడ్డి, టీటీడీ మాజీ జెఈఓ శ్రీనివాసరాజులు శుక్రవారం కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, హరి మాధవరెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు టిటిడి ఆలయాలు ముస్తాబు



నారాయణవనం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :మండలకేంద్రంలోని నారాయణవనంలో వెలసిన పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు, మిగిలిన ప్రైవేటు ఆలయాలు నూతన సంవత్సరాది వేడుకలను పురస్కరించుకొని ముస్తాబు చేస్తున్నారు. నూతన సంవత్సరాది వేడుకలను ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకు తెరచి శుద్ధి,అలంకరణ తర్వాత 4 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఆలయాన్ని తెరిచి శుద్ధి, పుణ్యవచనం అనంతర ం తిరుప్పావై ప్రవచనంతో శ్రీవారిని మేల్కొలిపిన తర్వాత భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. భక్తులు కరోనా నిబంధనల మేరకు మాస్కులను ధరించాలన్నారు. ఆలయంలో టిటిడి డైరీలు, క్యాలండర్లు అమ్మకానికి సిద్ధంగా వుంచినట్లు ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. అలాగే కైలాసనాధకోన ,శింగిరికోనలోని లక్ష్మీనరసింహస్వామి, నారాయణవనం తాతాసొరకాయులస్వామి ఆలయాలను అన్నివిధాలుగా ముస్తాబు చేశారు.

## కార్పొరేట్ ధీటుగా విద్యను అందించాలి

### రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి



వాకాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్ధిని విద్యార్ధులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన విద్యను అందించడం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాడని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం వాకాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్ధులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాబులను అందజేసారు. ట్యాబులను బై జ్యూస్‌ను సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాడు నేడు పథకం ద్వారా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించి కార్పొరేట్ దీటుగా సదుపాయాలు మెరుగుపరుస్తూ, విద్యాభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. ఆయన వెంట వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, నాగూర్ రెడ్డి, పాపా రెడ్డి శశిధర్ రెడ్డి, వాకాటి రవికుమార్, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌చే ప్రభుత్వ ఉద్యోగుల సంఘ క్యాలెండ్ ఆవిష్కరణ



తిరుపతిరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వైజెపి ప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఎపిజిఇఎ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీనివాసులు, మధుబాబు, పురుషోత్తంరెడ్డి, సుబ్బరాయుడు, రాజేష్, రవికుమార్, రమేష్‌రెడ్డి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాధ, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాంతి దుర్గ, రేవతి, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 'యువ గళం' పోస్టర్ ఆవిష్కరణ



తిరుపతిరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సుదీర్ఘ పాదయాత్రను పురస్కరించుకుని శని వారం పార్టీ కార్యాలయంలో తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి 'యువ గళం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు, చంద్రగిరి టిడిపి ఇన్‌చార్జి పులివర్తి ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులతో కలిసి యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించం జరిగిందని ఈశ్వరరెడ్డి తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రకు 'యువ గళం' అని పేరు పెట్టడం జరిగిందన్నారు. నారా లోకేష్ పాదయాత్ర జనవరి 27 తన తండ్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతి నిధ్యం వహిస్తున్న కుప్పం నుండి ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి యువనేత నారా లోకేష్ సుదీర్ఘ పాదయాత్ర 400రోజులు పాటు 4000 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణమూర్తిరెడ్డి, కత్తి సుధాకర్, నాగూరు శ్రీనివాసులు, హేమలత, గోపి, మంగళం భాస్కర్‌రెడ్డి, బ్రాహ్మణపట్టు మునికృష్ణారెడ్డి, మండల టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## చీకట్లో రుయా హాస్పిటల్ ఎంట్రన్స్ ఆర్చి

తిరుపతి (క్రీడ), డిసెంబర్ 31 ప్రభాతవార్త : తిరుపతి గవర్నమెంట్ రుయా హాస్పిటల్‌లో వెలగని దీపాలు చీకట్లో పేషంట్లు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యం వహించి హాస్పిటల్ ఎంట్రన్స్‌లోనే దీప స్తంభాలు లేకపోవడం అక్కడ వచ్చేవారు చీకట్లో బాధపడుతున్నారు. చీకట్లో ఆకతాయిలు మందు తాగి హల్‌చల్ చేస్తున్నారు. ఇక్కడ జరిగేవి అధికారులకు తెలియదా అని పేషంట్లు వారి సహాయకులు ప్రశ్నిస్తున్నారు.

## స్విమ్స్‌లో మెడికల్ ఆంకాలజీ ఓ.పి వైద్య సేవలు

తిరుపతినగరం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : రోజు రోజుకు పెరుగుతున్న క్యాన్సర్ రోగుల సౌకర్యార్థం ప్రస్తుతం స్విమ్స్‌లో అందుబాటులో వున్న సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీతో పాటు మెడికల్ ఆంకాలజీ ఓ.పి సేవలు కూడా అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని స్విమ్స్ మెడికల్ సూపరిన్‌టెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. మెడికల్ ఆంకాలజీ ఓ.పి వైద్య సేవలు 2వ తేదీ సోమవారం నుండి అందుబాటులో వుంటాయన్నారు. అలాగే స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రోయాంట్రాలజి మరియు జి.ఐ ఆంకాలజీ ఓ.పి వైద్య సేవలు సోమవారం నుండి శనివారం వరకు ప్రతి రోజు నిర్వహించబడుతుందనా ఆయన తెలిపారు.

## ఆఫ్‌లైన్ కౌంటర్ల వద్ద సకల సౌకర్యాలు



తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి: జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి భక్తులు ఆధార్‌కార్డు గుర్తింపుతో ఆఫ్‌లైన్‌లో దర్శన టోకెన్లు పొందే కౌంటర్ల వద్ద సకల సౌకర్యాలు కల్పించడమైందని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి జెఇఓ సదాభార్గవి తెలిపారు. తిరుపతి వాసులేగాక పరిసర ప్రాంతాల ప్రజలు, ఇతర ప్రాంతాల నుంచి టోకెన్లు పొందడానికి వచ్చిన భక్తులు సంయమనంతో ఉండాలని సూచించారు.నేటి మధ్యాహ్నం నుంచి జారీచేసే ఉచిత దర్శన టోకెన్లను క్యూలైన్లలో వరుసగా వచ్చి అందుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో టిటిడి సిఇ నాగేశ్వరరావు, విజిఓ మనోహర్,డిప్యూటీ ఇఓలు గోవిందరాజన్, సుబ్రమణ్యం, డిఇఓ భాస్కర్‌రెడ్డి, ఐటి జిఎం సందీప్ పాల్గొన్నారు.

## ధర్మారెడ్డికి పలువురు పరామర్శ



తిరుపతి,డిసెంబర్ 31ప్రభాతవార్త: కుమారుడిని కోల్పోయిన ఆవేదనలో ఉన్న టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డిని శనివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. నంద్యాలజిల్లా జూపాడు బంగ్లాలోని ఆయన స్వగృహంలో ఎంపి విజయ సాయిరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, మంత్రి వేణుగోపాలకృష్ణ తదితరులు ధర్మారెడ్డిని కలిసి మనోస్థైర్యం కల్పించారు.

# విద్య, సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు

### - రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేంద్రరెడ్డి


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహదారులు

చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త: సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య, సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారని, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలల తరహా విద్య నిరుపేద విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారులు, మాజీ ఎంపి జ్ఞానేంద్రరెడ్డి అన్నారు. డిఆర్‌డిఎ సమావేశ భవనంలో శనివారం ఉత్తమ అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసిస్తున్న టెన్త్ విద్యార్థులు ఒకొక్కరికి 20 వేల రూపాయల స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారులు జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు వంటి పలు పథకాలతో ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోంద న్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు వారిని మరింత ప్రోత్సాహం ఇస్తోందని, రానున్న సంవత్సరంలో సైతం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తామన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాల మేరకు విద్యార్థులు సత్‌ప్రవర్తనతో బాగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. డిఇఓ విజయేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడానికి చదువును మరింత ఇష్టంగా చదవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, నాటా సెక్రటరీ నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో న్యాయమూర్తులు



శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం ఒడిస్సా హైకోర్టు జడ్జి జస్టిస్ జస్వంత్ సింగ్, తెలంగాణా హైకోర్టు జడ్జి జస్టిస్ కార్తీక్, పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు జడ్జి జస్టిస్ రాజేష్ భరద్వాజ్‌లు విచ్చేశారు. వీరికి ఆలయాధికారులు దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల ప్రత్యేకదర్శనం చేయించుకోవడంతో పాటు పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దక్షిణామూర్తి సన్నిధి వద్ద వీరికి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచాలను అందించి సత్కరించారు.